దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!

సంపుటి: 3 | సంచిక : 256 | గురువారం 24. 9. 2026 | ఎడిటర్ వేముల అయోధ్య రాములు | పేజీలు 4 | వెల: 5.00

## రాజకీయాల పరమార్థం నిస్వార్థ ప్రజాసేవే..

**తొలి సమయం హైదరాబాద్**

రాజకీయాలు అంటే కేవలం ఎన్నికలు, ఓట్లు మాత్రమే కాదని, సమాజ హితం కోసం నిస్వార్థ సేవ చేయడమే ప్రజాప్రతినిధికి నిజమైన సంతృప్తినిస్తుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు పేర్కొన్నారు. ప్రధాని నరేంద్రమోడీ 25 ఏళ్ల ప్రజాసేవను పురస్కరించుకుని, సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా బీజేవైఎం ఆధ్వర్యంలో బుధవారం నాగోల్‌లో భారీ రక్తదాన శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రాంచందర్ రావు రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి, తానూ రక్తదానం చేసి యువతలో ఉత్సాహం నింపారు. మోడీని ఆదర్శంగా తీసుకొని రాష్ట్రవ్యాప్తంగా 25 వేల మంది యువతీయువకులు రక్తదానం చేయడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు గణేష్ కుందే తదితర నాయకులు పాల్గొన్నారు.

### అల్పపీడనం ప్రభావంతో
## భారీ వర్షాలు
### కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలి
### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచన




**తొలి సమయం హైదరాబాద్**

అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో మరో రెండు రోజుల పాటు భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో రెడ్ అలర్ట్ జారీ చేసిన జిల్లాల కలెక్టర్లు మరింత అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాలపై ప్రత్యేక దృష్టి సారించి ముందస్తు సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. లోతట్టు ప్రాంతాలు, వాగులు, చెరువులు, వరద ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, అవసరమైన చోట ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేలా అధికారులు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ప్రతి జిల్లాలో 24 గంటలూ అందుబాటులో ఉండే కంట్రోల్ రూమ్, టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు చేసి ప్రజలకు తక్షణ సహాయం అందించాలని కలెక్టర్లను ఆదేశించారు.

## యాదాద్రి థర్మల్‌కు 'బొగ్గు ఎలా'?



**తొలి సమయం హైదరాబాద్**

యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో పూర్తి స్థాయిలో విద్యుదుత్పత్తి జరగకపోవడానికి కారణాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అధికారులను ప్రశ్నించారు. ఎంసీఆర్ హెచ్‌ఆర్డీలో బుధవారం విద్యుత్ శాఖపై నిర్వహించిన సమీక్షలో యాదాద్రి థర్మల్ కేంద్రం నిర్మాణం, బొగ్గు లభ్యత, రవాణా వ్యయం, సింగరేణి పరిస్థితులు, రాష్ట్రంపై పడుతున్న అదనపు ఆర్థిక భారం తది తర అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో విద్యుత్ అవసరాలు పెరుగుతున్న నేపథ్యంలో యాదాద్రి ప్లాంట్‌ను పూర్తి సామర్థ్యంతో నడిపించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు.

**జీ9 బొగ్గు అవసరం**

యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో విద్యుదుత్పత్తికి జీ9 నాణ్యత కలిగిన బొగ్గు అవసరమని అధికారులు సమీక్షలో వివరించారు. అయితే సింగరేణి బొగ్గు గనుల్లో ప్రస్తుతం జీ9 బొగ్గును ఉత్పత్తి చేసే బ్లాకులు లేవని తెలిపారు. సమీప భవిష్యత్తులో సింగరేణి నుంచి జీ9 బొగ్గు అందుబాటులోకి వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ పరిస్థితిపై సీఎం, డిప్యూటీ సీఎం తీవ్రంగా ప్రశ్నించినట్లు తెలిసింది. జీ9 బొగ్గు లభ్యతే సమస్యగా ఉన్నప్పుడు అదే నాణ్యతకు అనుగుణంగా సాంకేతికతను ఉపయోగించి యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని ఎందుకు నిర్మించాల్సి వచ్చిందని అధికారుల నుంచి వివరాలు కోరారు. ప్లాంట్ నిర్మాణ సమయంలో బొగ్గు లభ్యత, భవిష్యత్తులో అవసరాలు, రవాణా వ్యయం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకున్నారా? లేకపోతే ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించినట్లు సమాచారం. సాగుకు కేవలం సోలార్ విద్యుత్ మాత్రమే సరఫరా చేయాలని కేంద్ర ప్రభుత్వం డిస్కంలకు సూచించిందని అధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు.

**పిట్‌హెడ్ విధానంపై ప్రశ్నలు**

సాధారణంగా బొగ్గు గనుల సమీపంలోనే థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే బొగ్గు రవాణా వ్యయం తగ్గుతుంది. దీనినే పిట్‌హెడ్ విధానం అంటారు. అయితే యాదాద్రి థర్మల్ కేంద్రాన్ని బొగ్గు గనులకు దూరంగా ఎందుకు ఏర్పాటు చేశారనే అంశంపైనా సీఎం, డిప్యూటీ సీఎం అధికారులను నిలదీశారు. యాదాద్రి ప్లాంట్‌ను పిట్‌హెడ్ ప్రాంతంలో కాకుండా దూరంగా ఏర్పాటు చేయడం వల్ల బొగ్గును రైలు, ఇతర రవాణా మార్గాల ద్వారా తరలించాల్సి వస్తోందని, దీంతో విద్యుత్ ఉత్పత్తి వ్యయం పెరుగుతోందని అధికారులు వివరించినట్లు తెలిసింది. ప్లాంట్ నిర్మాణ సమయంలోనే ఈ అంశాలను పరిగణనలోకి తీసుకున్నారా? దూరంగా నిర్మించడం వల్ల రాష్ట్రానికి దీర్ఘకాలంలో ఎంత అదనపు భారం పడుతుందనే దానిపైనా వివరాలు సమర్పించాలని సీఎం సూచించారు.

**రాజకీయ కారణాలతోనేనా?**

యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని పిట్‌హెడ్ ప్రాంతంలో ఏర్పాటు చేయకుండా దూరంగా నిర్మించడానికి గతంలో రాజకీయ కారణాలే ప్రధానంగా ఉన్నాయని అధికారులు సమీక్షలో వెల్లడించినట్లు సమాచారం. దీనిపై సీఎం, డిప్యూటీ సీఎం మరిన్ని వివరాలు అడిగినట్లు తెలిసింది. బొగ్గు గనుల నుంచి దూరంగా ప్లాంట్ ఏర్పాటు చేయడం వల్ల ప్రస్తుతం బొగ్గు రవాణా, సరఫరా వ్యయం రాష్ట్ర ఖజానాపై భారంగా మారిందని అధికారులు వివరించారు. యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రానికి బొగ్గును తరలించి సరఫరా చేయడం వల్ల తెలంగాణపై రూ.40 వేల కోట్ల అదనపు భారం పడుతోందని అధికారులు సమీక్షలో తెలిపారు.

## రేవంత్ రెడ్డికి నెల రోజుల డెడ్ లైన్ విధించిన కవిత

- ఆదిలాబాద్ రిమ్స్ ప్రమాదానికి ప్రభుత్వమే కారణమన్న కవిత
- ఐదుగురు పిల్లలు ప్రాణాలు కోల్పోతే రేవంత్ కు పరామర్శించే
- సమయం కూడా లేకపోయిందని మండిపాటు
- నెల రోజుల్లోగా ప్రభుత్వ ఆసుపత్రులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని హెచ్చరిక



ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలోని స్పెషల్ న్యూబోర్న్ కేర్ యూనిట్ లో చోటుచేసుకున్న ఏసీ పేలుడు ఘోర ప్రమాదానికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని, ఈ ఘటనలో ఐదుగురు పసికందులు మరణించడం అత్యంత ఆవేదన కలిగిస్తోందని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రమాదంలో గాయపడి ఆదిలాబాద్‌లోని సురక్ష చిల్డ్రన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను, వారి తల్లిదండ్రులను నేడు ఆమె పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన కవిత... ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను దత్తత తీసుకున్నానన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఐదుగురు గిరిజన, మైనార్టీ పసిపిల్లలు ప్రాణాలు కోల్పోతే కనీసం వచ్చి పరామర్శించే సమయం కూడా కేటాయించకపోవడం దారుణమన్నారు. వైఫల్యాలను ఎండగడుతూ, సీఎంకు నెల రోజుల గడువు విధిస్తున్నట్లు ప్రకటించారు.

మిగతా 2 లో

## బీఆర్ఎస్ ఒత్తిడి పెడితే మూడు మోటార్లు నడుపుతున్నారు



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పరిపాలన చేతకాక నీటి నిర్వహణలో వైఫల్యం చెంది ఈ రోజు ఎల్‌నినో పేరు చెప్పి తప్పించుకుంటున్నరు. నిజంగా చెప్పాలంటే ఈ రాష్ట్రంలో ఎల్‌నినో కాదు కరువు.. కాంగ్రెస్ వల్ల కరువు అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు అన్నారు. నాగర్‌కర్నూల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. పక్క రాష్ట్రంలో ఎక్కడా క్రాప్ హాలీడే లేదు. కానీ తెలంగాణకు మాత్రం క్రాప్ హాలీడే ప్రకటించారు. 2 రాష్ట్రాలకు అదే కృష్ణా, గోదావరి నదులు.. ఏపీలోనేమో క్రాప్ హాలీడే లేదు.. తెలంగాణలో మాత్రం క్రాప్ హాలీడే. దీనిక్కారణం నీళు లేక కాదు.. కాంగ్రెస్ ప్రభుత్వం చేతగానితనం.. కాంగ్రెస్ ప్రభుత్వ చేతగాకనే ఈ రోజు ఈ రాష్ట్రంలో కరువుపరిస్థితుల వల్ల రైతాంగం కన్నీళ్లు పెడుతున్నటువంటి పరిస్థితి. ఇది నేను నోటిమాట చెప్పడం లేదు.. రాజకీయ ఆరోపణ అంతకంటే కాదు.. ఇది వాస్తవం.. ఎందుకీ ఇది ఖచ్చితంగా వాస్తవం అని నేను చెప్తున్నాను.

## అమెరికా వెళ్లనున్న ప్రధాని మోదీ
### డిసెంబర్‌లో జీ20 సదస్సుకు హాజరు



ప్రధాని నరేంద్ర మోదీ త్వరలో అమెరికా వెళ్లబోతున్నారు. డిసెంబర్‌లో జరిగే జీ20 సదస్సులో పాల్గొనేందుకు మోదీ అమెరికాలో పర్యటిస్తారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ సదస్సుకు అధ్యక్షత వహిస్తారు. డిసెంబర్ 14, 15 తేదీల్లో అమెరికా, ఫ్లోరిడాలోని ట్రంప్ నేషనల్ డోరల్ మియామి రిసార్ట్‌లో ఈ సదస్సు జరగనుంది. ఈ సదస్సుకు జీ20 దేశాల అధినేతలు హాజరవుతారు. మోదీ అమెరికా పర్యటన దాదాపు ఖరారైనప్పటికీ.. ప్రభుత్వం అధికారికంగా ఇంకా ప్రకటించలేదు. మోదీ ఈ సదస్సుకు హాజరైతే అక్కడ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో మోదీ ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. ప్రధానంగా వ్యాపారం, వాణిజ్యం వంటి అంశాలపై చర్చలు జరుగుతాయి. ఇటీవల ఇండియాపై అమెరికా విధిస్తున్న సుంకాలపై చర్చలు జరుగుతాయి. రష్యా, ఇరాన్ నుంచి చమురు కొంటున్నందున ఇండియాపై అమెరికా భారీ సుంకాలు విధిస్తోంది.

మిగతా 2 లో

## రైతుల పోరాటంతోనే ప్రభుత్వం దిగొచ్చింది
### జూరాల నీటి విడుదలపై కేటీఆర్

- జూరాల కుడి, ఎడమ కాలువలకు నీటిని విడుదల చేసిన ప్రభుత్వం
- పోరాడితో పోయేదేమీ లేదు, బానిస సంకెళ్లు తప్ప అన్న కేటీఆర్
- రైతుల ఉద్యమ ఒత్తిడి వల్లే ప్రభుత్వం దిగొచ్చిందని వ్యాఖ్య



జూరాల ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువలకు అధికారులు నీటిని విడుదల చేసిన పరిణామంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. "పోరాడితే పోయేదేమీ లేదు.. బానిస సంకెళ్లు తప్ప" అనే ప్రసిద్ధ నినాదాన్ని గుర్తుచేస్తూ... తమ హక్కుల సాధన కోసం రోడ్డెక్కిన పాలమూరు అన్నదాతల పోరాట పటిమ గొప్పదని కొనియాడుతూ సోషల్ మీడియా వేదికగా ట్వీట్ చేశారు. కాలువలకు నీరు అందక పంట పొలాలు ఎండిపోతున్న విపత్కర పరిస్థితుల్లో రైతులు చేసిన సమరశీల పోరాటం అత్యంత స్ఫూర్తిదాయకమని అభివర్ణించారు. రైతాంగ సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన.

## మెట్రో ప్రయాణీకులకు సమగ్ర మొబిలిటీ ప్లాన్

మెట్రో స్టేషన్ల నుంచి ప్రయాణికులు, పాదచారులు, విద్యార్థులు తమ గమ్యస్థానాలకు సురక్షితంగా, సౌకర్యవంతంగా చేరుకునేలా కారిడార్‌లో సమగ్ర మొబిలిటీ వ్యవస్థను అభివృద్ధి చేయాలని అధికారులను మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్ ఆదేశించారు. జేఎన్‌టీయూ--మియాపూర్--రాయదుర్గ్ మెట్రో కారిడార్‌లో ట్రాఫిక్ మొబిలిటీ మరియు లాస్ట్-మైల్ కనెక్టివిటీ అంశాలపై సీఎంసీ ప్రధాన కార్యాలయంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్ అధ్యక్షతన బుధవారం సమావేశం నిర్వహించారు. సుమారు 8.5 కి.మీ. కారిడార్లో ఫుట్‌పాత్‌లకు సంబంధించిన మిస్సింగ్ లింకులు, పాదచారుల క్రాసింగ్‌లు, ఆక్రమణలు, సురక్షితం కాని ప్రాంతాలను గుర్తించి అవసరమైన మెరుగుదలలను పరిశీలించడంతోపాటు పూర్తి చేయాలని అన్నారు. మెట్రో స్టేషన్లు, ప్రధాన జంక్షన్ల వద్ద ప్రత్యేక పికప్--డ్రాప్ పాయింట్లు, ఫీడర్ ఆటో స్టాండ్ల ఏర్పాటుకు అనువైన ప్రాంతాలను గుర్తించాలని సూచించారు.

ట్రాఫిక్ రద్దీ ప్రాంతాలు, ప్రమాదాలకు అవకాశం ఉన్న ప్రదేశాలు, పాదచారుల క్రాసింగ్‌లు, సైన్‌బోర్డులు, బారికేడింగ్ మరియు ట్రాఫిక్ నియంత్రణ అవసరాలను సమీక్షించారు. పాఠశాల బస్సులు, వ్యాన్ల రాకపోకలు, పీక్ అవర్స్‌లో తల్లిదండ్రుల వాహనాల కారణంగా ఏర్పడే ట్రాఫిక్ రద్దీని పరిశీలించాలని సూచించారు. ప్రధాన రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పాఠశాలలకు సమీపంలో ప్రత్యేక పికప్--డ్రాప్ ప్రాంతాలను ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని అధికారులను కోరారు. నడక, సైక్లింగ్, ఫీడర్ ఆటోలు/ఈ-ఆటోలు, పాఠశాలలు, కార్యాలయాలు, నివాస ప్రాంతాలు మరియు వాణిజ్య ప్రాంతాలను అనుసంధానించే సమగ్ర లాస్ట్-మైల్ నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయాలని నిర్ణయించారు.



## పీహెచ్‌సీల్లో ఆకస్మిక తనిఖీలు

**ఆరోగ్య పథకాల లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి: డీఎంహెచ్ఓ డాక్టర్ బి. రవి రాథోడ్**



**తొలి సమయం/కొత్తగూడ: మహబూబాబాద్ 23 సెప్టెంబర్ 2026**

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ బుధవారం ఆకస్మికంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీల్లో అందుతున్న వైద్య సేవలు, అమలవుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్య పథకాలపై ఆయన సమీక్షించారు.వివిధ ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన రికార్డులు, సిబ్బంది హాజరు రిజిస్టర్లను పరిశీలించిన డీఎంహెచ్ఓ.. నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. ముఖ్యంగా 0--5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ వ్యాధి నిరోధక టీకాలు పూర్తి స్థాయిలో అందేలా ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.సీజనల్ వ్యాధుల వ్యాప్తిని దృష్టిలో ఉంచుకుని అవసరమైన మందులు, పరీక్షా కిట్లు, ఇతర వైద్య సామగ్రిని పీహెచ్‌సీల్లో తగినంతగా అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వైద్య సేవలను నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.అలాగే జిల్లాలో కొనసాగుతున్న వినాయక నిమజ్జన కార్యక్రమాల నేపథ్యంలో ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాల ఏర్పాట్లను కూడా డీఎంహెచ్ఓ పరిశీలించారు. నిమజ్జన ప్రాంతాల్లో అవసరమైన వైద్య సిబ్బంది, మందులు, అత్యవసర వైద్య పరికరాలను సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీల్లో కొత్తగూడ వైద్యాధికారి వరుణ్,గంగారం వైద్యాధికారి డాక్టర్ కిరణ్, గూడూరు వైద్యాధికారి డాక్టర్ పవన్‌తో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తగూడ గణనాథుడి లడ్డూ రూ.26 వేలకు వేలం

**లడ్డూను సొంతం చేసుకున్న మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్.. యూత్ క్లబ్‌కు మరో రూ.4 వేల విరాళం**



**తొలి సమయం/కొత్తగూడ: మహబూబాబాద్ 23 సెప్టెంబర్ 2026**

కొత్తగూడ మండల కేంద్రంలో జీచీజ యూత్ ఆధ్వర్యంలో తొమ్మిది రోజులుగా గణనాథుడికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు, ఉత్సవాలు నిర్వహించారు. ఉత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించిన లడ్డూ వేలం పాట భక్తులను ఆకట్టుకుంది. ఈ వేలం పాటలో మాజీ సర్పంచ్, జీచీజ యూత్ అధ్యక్షుడు మల్లెల రణధీర్ రూ.26 వేలతో గణనాథుడి లడ్డూను సొంతం చేసుకున్నారు. అంతేకాకుండా యూత్ క్లబ్ నిర్వహణకు తనవంతు సహాయంగా మరో రూ.4 వేల విరాళాన్ని అందజేస్తానని ప్రకటించారు.భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ లడ్డూ వేలంలో రణధీర్ ఉత్సాహంగా పాల్గొని లడ్డూను దక్కించుకోవడంతో యూత్ సభ్యులు, భక్తులు హర్షం వ్యక్తం చేశారు. గణనాథుడి ఆశీస్సులతో తన కుటుంబానికి సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని రణధీర్ ఆకాంక్షించారు. గణపయ్య ఆశీస్సులు రణధీర్ కుటుంబంపై ఎల్లప్పుడూ ఉండాలని భక్తులు కోరుకుంటూ, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## డీఎస్సీఎస్‌సీడీఎస్ ఈడీగా వీ. ఉపేంద్ర బాధ్యతల స్వీకరణ

**తొలి సమయం మహబూబాబాద్ సెప్టెంబర్ 23:**



మహబూబాబాద్ జిల్లా షెడ్యూల్డ్ కాస్ట్స్ కో-ఆపరేటివ్ డెవలప్‌మెంట్ సొసైటీ (డీఎస్సీ సి డి ఎస్) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా వీ. ఉపేంద్ర బుధవారం బాధ్యతలు స్వీకరించారు.తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు మహబూబాబాద్ జిల్లాలో పోస్టింగ్ లభించింది.ఇంతకుముందు ఆమె ఖమ్మం జిల్లాలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా విధులు నిర్వహించారు.తెలంగాణ ప్రభుత్వం షెడ్యూల్డ్ కాస్ట్ డెవలప్‌మెంట్ (ఎస్సిపి) శాఖ ద్వారా జారీ చేసిన జీవో . ఆర్టి నంబర్ 233,తేదీ: 11.09.2026లో రాష్ట్రంలోని మూడు షెడ్యూల్డ్ కాస్ట్స్ కో-ఆపరేటివ్ డెవలప్‌మెంట్ సొసైటీలకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లుగా పదోన్నతి కల్పించి పోస్టింగ్‌లు కేటాయించింది.ఇందులో భాగంగా వీ. ఉపేంద్రను మహబూబాబాద్ డీఎస్సీ ఎస్సీడీఎస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

### ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు పోస్టింగ్

ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొన్న వివరాల ప్రకారం.. ఖమ్మంలో ఈవో, డీఎస్సీ సి డి ఎస్ గా పనిచేస్తున్న వీ. ఉపేంద్రకు మహబూబాబాద్ డిసిసి ఎస్సీడీఎస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పోస్టింగ్ ఇచ్చారు.ఈ పోస్టింగ్ ప్రస్తుతం ఉన్న ఖాళీకి అనుగుణంగా చేపట్టినట్లు ఉత్తర్వుల్లో ప్రభుత్వం పేర్కొంది.అలాగే పదోన్నతి పొందిన అధికారులు తమకు కేటాయించిన పోస్టుల్లో 15 రోజుల్లోగా విధుల్లో చేరాలని,సంబంధిత శాఖాధికారులు, జిల్లా కలెక్టర్లు తదుపరి అవసరమైన చర్యలు తీసుకుని అధికారులు విధుల్లో చేరినట్లు ప్రభుత్వానికి అనుగుణ నివేదిక సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు

## మానుకోట సాంస్కృతిక సారథి జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

- **అధ్యక్షుడిగా మునుకుంట్ల ఐలేష్ కుమార్.. ప్రధాన కార్యదర్శిగా బండ వెంకన్న**
- **కళాకారుల ఐక్యత, సంక్షేమం కోసం సమష్టిగా కృషి చేస్తాం**

**తొలి సమయం మహబూబాబాద్ , సెప్టెంబర్ 23:**

తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల మహబూబాబాద్ జిల్లా సమావేశం బుధవారం ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగింది.జిల్లాలోని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు పెద్ద సంఖ్యలో సమావేశానికి హాజరై కళాకారుల సమస్యలు, సంక్షేమం, సాంస్కృతిక కార్యక్రమాలు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా నూతన జిల్లా కార్యవర్గాన్ని సభ్యులందరి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు



.తెలంగాణ ప్రభుత్వ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కళాకారులు కీలక పాత్ర పోషిస్తున్నారని సమావేశంలో పలువురు పేర్కొన్నారు. జానపద కళలు, పాటలు, నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా ప్రభుత్వ కార్యక్రమాలు, సామాజిక అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడంలో కళాకారులు చేస్తున్న కృషిని గుర్తు చేశారు.

**ఏకగ్రీవంగా నూతన కార్యవర్గం**

సభ్యుల ఏకాభిప్రాయంతో మునుకుంట్ల ఐలేష్ కుమార్‌ను జిల్లా అధ్యక్షుడిగా, బండ వెంకన్నను ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే వజ్జ రాజ్యలక్ష్మిని ఉపాధ్యక్షురాలిగా, దొంగీ రోజా సహాయ కార్యదర్శిగా ప్రవీణ్ కుమార్ ను అధికారిగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులకు కళాకారులు అభినందనలు తెలిపారు. ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన జిల్లాలోని కళాకారులందరికీ మునుకుంట్ల ఐలేష్ కుమార్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

**నూతన కార్యవర్గం**

జిల్లా అధ్యక్షుడు: మునుకుంట్ల ఐలేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి: బండ వెంకన్న,,ఉపాధ్యక్షురాలు: వజ్జ రాజ్యలక్ష్మి.సహాయ కార్యదర్శి: డాంగి రోజా కోశాధికారి: ప్రవీణ్ కుమార్

## జూరాలయకట్టుకు నీళ్లు ఇచ్చి తాగునీటికి కర్ణాటక నుంచి తెచ్చుకోవాలి: సిపిఐ

**తొలి సమయం, వనపర్తి, సెప్టెంబర్ 23**

జూరాల ప్రాజెక్టులో నిలువ నీటిని వెంటనే పంటలకు వదిలి, తాగునీటి ఇబ్బంది ఏర్పడినప్పుడు తర్వాత కర్ణాటక ప్రాజెక్టు నుంచి నీరు తెచ్చుకోవాలని సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం వనపర్తి సిపిఐ ఆఫీసులో మాట్లాడుతూ. జిల్లా మంత్రులు పూలుచల్లి జల హారతి ఇచ్చి జూరాల కాలువలకు నీళ్లు వదిలితేనే ప్రభుత్వంపై నమ్మకంతో పంటలు వేశారన్నారు. కోట్ల రూపాయలు అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టారన్నారు.ఎల్ నినో వచ్చిందని భవిష్యత్తులో తాగునీటికి కావాలని తొమ్మిది రోజులుగా అర్ధాంతరంగా జూరాల కాల్వలకు నీళ్లు వదలకపోవటంతో పంటలు ఎండిపోతున్నాయి అన్నారు. ఈ దశలో రైతులు పంటలు కాపాడుకునేందుకు నీరు వద




లాలని జూరాల వద్ద ఆందోళనలకు దిగితే వివిధ రాజకీయ పార్టీలు మద్దతుగా ఆందోళనలు చేపట్టాయి అన్నారు. పార్టీల నేతలను అక్రమంగా గృహ నిర్బంధం చేయటం, ముందస్తు ఫారెస్టులు చేయటం అప్రజాస్వామికమన్నారు. రైతుల ఆందోళనలు తీవ్రవ్వడంతో ఇప్పుడు కర్ణాటక ప్రాజెక్టుల నుంచి రోజు ఐదువేల క్యూసెక్కుల నీరు 15 రోజులపాటు వదిలేలా ఆ ప్రభుత్వాన్ని ఒప్పిస్తామని తెలంగాణ ప్రభుత్వం చెప్పటం ముందుచూపులేని తమన్నారు. ప్రస్తుతం జూరాలలో 9 టీఎంసీల నీరు ఉందని 1.8 టిఎంసిలు ఉంచుకొని మిగతావి పంటలకు వదిలి కాపాడాలన్నారు. తాగునీటికి కొదత ఏర్పడితే అప్పుడు కర్ణాటకను అడిగి ఇప్పుడు తెస్తామంటున్న నీటిని తెచ్చుకుంటే సరిపోతుంది అన్నారు. రేపటి నుంచి జూరాలయకట్టుకు నీళ్లు వదలాలని లేదంటే రైతులను సమీకరించి పోరాడుతామని హెచ్చరించారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు కళావతమ్మ, నేతలు చిన్న కురుమన్న శేఖర్ లక్ష్మీనారాయణ జయమ్మ వెంకటమ్మ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## వేం ఫోటోతో మహిళలకు మంగళహారతులు..

- **చిలువేరు సమ్మయ్య గౌడ్ కానుక**
- **రాక్ స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన**
- **యువత ఆధ్యాత్మిక,సామాజిక కార్యక్రమాల్లో భాగస్వామ్యం అభినందనీయమన్న సమ్మయ్య గౌడ్**

**తొలి సమయం; కేసముద్రం/ (మహబూబాబాద్), సెప్టెంబర్ 23:**



కేసముద్రం మండలం అర్పణపల్లి గ్రామం రాక్ స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కుంకుమార్చన కార్యక్రమం భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా జరిగింది.కుంకుమార్చనలో పాల్గొన్న సుమారు 100 మంది మహిళలకు రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి చిత్రంతో కూడిన మంగళహారతుల పళ్లెంలను కేసముద్రం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్ బహూకరించారు.ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ అర్పణ పల్లి ఆడబిడ్డలకు మహిళలకు కుంకుమార్చనకు ప్లేట్లను బహుకరించడం ఆనందంగా ఉందని



అన్నారు.గ్రామం సుభిక్షంగా ఉండాలని,ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని, పిల్లలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన నిర్వహించిన రాక్ స్టార్ యూత్ అసోసియేషన్ సభ్యులను అభినందించారు.యువత ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాల్లో ముందుండటం ద్వారా గ్రామంలో ఐక్యత,సేవాభావం మరింత పెంపొందుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రాక్



స్టార్ యూత్ ప్రెసిడెంట్ సింగని ప్రశాంత్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కామగాని సరయ్య, ఉపసర్పంచ్ కంచ శ్రీను, మాజీ సర్పంచ్ గంధసిరి వెంకన్న, వార్డు సభ్యులు సింగని ప్రభాకర్,గంధసిరి సంతోష్, గుండెబోయిన సుధాకర్, నాయకులు బుడగబోయిన అశోక్ సింగని వెంకటేష్, మహేష్, చాంద్ పాషా, అమీర్, శ్రీనాథ్, గ్రామ పెద్దలు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

## పిల్లలకు పౌష్టికాహారం అందించాలి

**తొలి సమయం; కేసముద్రం/ (మహబూబాబాద్), సెప్టెంబర్ 23:**

భూక్యా రాం తండ,కాలనీ తండా అంగన్వాడీ సెంటర్ లో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ మాట్లాడుతూ గ్రామాలలో దొరికే చిరుధాన్యాలతో రుచికరమైన వంటకాలు చేసుకొని పిల్లలు, తల్లులు పెద్దలు అందరూ తినడం వల్ల ఆరోగ్యకరంగా ఉంటారని



అన్నారు. అలాగే ఆకుకూరలు ఎక్కువ తినడం వలన రక్తం వృద్ధి చెందుతుందని అన్నారు.గ్రామ సర్పంచ్ సోమీ మాట్లాడుతూ అంగన్వాడీ సెంటర్ లో పిల్లలు తల్లులు ప్రతిరోజు ఆహారం తినాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆశ కవిత, అంగన్వాడి టీచర్ సలీమా,వార్డ్ మెంబర్ లక్ష్మి,తల్లులు పిల్లలు పాల్గొనడం జరిగింది.

## తాటిపాములలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**తొలి సమయం । సూర్యాపేట జిల్లా । తిరుమలగిరి, సెప్టెంబర్, 23:**

తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామంలో రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. జడ్పీహెచ్ఎస్, ప్రాథమిక పాఠశాలల్లో రూ.7 కోట్ల నిధులతో నిర్మించనున్న అదనపు తరగతి గదుల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తాను రాజకీయాలు చేయడానికి గ్రామానికి రాలేదని, తుంగతుర్తి నియోజకవర్గం నుంచి పోటీ చేయబోనని స్పష్టం చేశారు. తాను పుట్టి పెరిగిన తాటిపాముల గ్రామ ప్రజల రుణం తీర్చుకునేందుకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. దేవాదుల నీటిని తుంగతుర్తి నియోజకవర్గానికి తీసుకువచ్చే ప్రక్రియను రెండేళ్లలో పూర్తి చేస్తామని




చెప్పారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్టు విషయంలో మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి రాష్ట్రానికి నీటిని తీసుకురావడానికి కృషి చేస్తానన్నారు. గ్రామంలో హైదరాబాద్, సూర్యాపేట కార్పొరేట్ స్థాయి విద్య అందించేలా పాఠశాలల అభివృద్ధికి చర్యలు చేపడతామని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లలోనే పేదలకు రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు అందించిందని మంత్రి పేర్కొన్నారు. అనంతరం గ్రామంలో తన చిన్ననాటి జ్ఞాపకాలను ప్రజలతో పంచుకున్న ఆయన, యశ్వంతపూర్ వాగు పనులను పరిశీలించారు.

## సూర్యాపేటలో రూ.3.21 లక్షలకు వినాయకుడి లడ్డూ వేలం



**తొలి సమయం। సూర్యాపేట జిల్లా। సూర్యాపేట టౌన్। సెప్టెంబర్ 23:**
పట్టణంలోని శ్రీ వేదాంత భజన మందిరం ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయకుడి లడ్డూ వేలంలో రూ.3.21 లక్షల ధర పలికింది. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బెలిదే శ్రీనివాస్ లడ్డూను దక్కించుకున్నారు. గతేడాది రూ.2.21 లక్షలకు వేలం కాగా, ఈసారి రూ.లక్ష అదనంగా ఆదాయం సమకూరింది. శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పూల సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ట్రాక్టర్ నడిపి భక్తులను ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, భజన మందిరం నిర్వాహకులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేటలో అవిశ్రాంతంగా కొనసాగుతున్న బుల్లెట్ ట్రైన్ సాధన దీక్ష

**తొలి సమయం। సూర్యాపేట జిల్లా।సూర్యాపేట టౌన్। సెప్టెంబర్, 23:**
సూర్యాపేట జిల్లా కేంద్రంలో ధర్నా చౌక్ వద్ద బుల్లెట్ ట్రైన్ సాధన అఖిలపక్ష పోరాట కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న దీక్ష బుధవారం నాటికి 41 రోజుకు చేరుకుంది.ఈ దీక్షకు పలువురు పట్టణ ప్రముఖులు సంఘీభావం తెలిపారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు కొనసాగిన ఈ దీక్షను ప్రముఖ న్యాయవాది తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుల్లెట్ ట్రైన్ సాధన సమితి కమిటీ నాయకులు కుంట్ల ధర్మార్జున్ దీక్షలో కూర్చున్న వారికి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారి 65 ను ఆనుకొని బుల్లెట్ ట్రైన్ రావాల్సిందేనని ఇందుకోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చర్యలు చేపట్టాలని లేని పక్షంలో ఉద్యమాలను ఉధృతం చేస్తానని చేస్తామని హెచ్చరించారు. అదేవిధంగా ఈ దీక్షకు టిఆర్ఎస్ పార్టీ సూర్యాపేట మండల యూత్ నాయకులు చేరుకు అయోధ్య సంఘీభావం తెలిపారు.కాగా 41వ రోజు దీక్షలో బుల్లెట్ ట్రైన్ సాధన సమితి సభ్యులు సామాజిక వేత్తలు ప్రజాసంఘాల నాయకులు మండారి డేవిడ్ కుమార్ రమణాచారి,వెలుగు వనిత, సీనియర్ జర్నలిస్టులు భూపతి రాములు గౌడ్,కందుకూరి యాదగిరి,భూర వెంకటేశ్వర్లు, నాగవెల్లి కరుణాకర్, యార్కకచర్ల శోభారాణి, నల్లగొండ నాగన్న, నల్లగొండ రమ్య,ధరావతు రవీందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు..

## గ్రామాల్లో సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు చేపట్టాలి



**తొలి సమయం। సూర్యాపేట జిల్లా। తుంగతుర్తి, సెప్టెంబర్ 23:**
తుంగతుర్తి ప్రాంతంలోని పలు గ్రామాల్లో వర్షాలతో విషజ్వరాలు, సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో వైద్య సిబ్బందితో నివారణ చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ ప్రతినిధులు డ్యూటీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజుకు వినతిపత్రం అందించారు. అనంతరం నిర్మాణంలో ఉన్న 100 పడకల ఆసుపత్రి పనులను పరిశీలించి, పనులను వేగవంతం చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరారు. ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గోపగాని రమేష్, గోపగాని వెంకన్న, బొంకూరి మల్లేష్, బొజ్జ సాయికిరణ్, ఉప్పుల నాగమల్లు, గుడిపాటి వీరయ్య, గడ్డం సోమేశ్, మల్లెపాక ముత్తయ్య, పాలడుగు జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలను సంరక్షించి ప్రకృతిని కాపాడాలి




**తొలి సమయం।సూర్యాపేట జిల్లా।సూర్యాపేట టౌన్। సెప్టెంబర్, 23:**
పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్షాది పిలుపునిచ్చారు. బుధవారం సూర్యాపేట జమ్మిగడ్డలోని లయన్స్ క్లబ్ ఐ హాస్పిటల్‌లో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో వారు పాల్గొని మొక్కలు నాటారు. నేడు నాటిన మొక్కలే భవిష్యత్ తరాలకు జీవనాధారమని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు లయన్స్ క్లబ్ చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెబ్బేరు మండలంలో పిడుగు బీభత్సం : మహిళ మృతి, ఇద్దరికి గాయాలు

**తొలి సమయం పెబ్బేరు సెప్టెంబర్ 23**
వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం సుగూరు గ్రామ శివారులోని పంట పొలాల వద్ద బుధవారం సాయంత్రం పిడుగు పడి ఒక మహిళ అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఇద్దరు మహిళలు తీవ్రంగా గాయపడ్డారు.వివరాల్లోకి వెళితే.. సుగూరు గ్రామానికి చెందిన కొంతమంది మహిళలు పొలం పనులు చేసుకుంటుండగా ఒక్కసారిగా వాతావరణం మారి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం ప్రారంభమైంది. ఈ క్రమంలో పొలాలపై పిడుగు పడటంతో ముగ్గురు మహిళలు తీవ్రంగా గాయపడ్డారు.గాయపడిన వారిలో





కుమ్మరి లక్ష్మి (35) పరిస్థితి విషమించి ఘటనా స్థలంలోనే మృతి చెందింది. తీవ్ర గాయాలైన అనురాధ, సువర్ణలను వెంటనే స్థానికులు 108 వాహనంలో వనపర్తి ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారికి అత్యవసర విభాగంలో చికిత్స అందిస్తున్నట్లు వైద్యులు తెలిపారు.సమాచారం అందుకున్న పోలీసులు, రెవెన్యూ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతురాలి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు..

అనురాధ w/o వెంకటయ్య _40/_sugur
సువర్ణ w/o ఏళ్ళ స్వామి- 35బిసుగుర్
లక్ష్మి w/o పర్శరాములు 38 సుగుర్ వీళ్ళజ్

## డ్రైనేజీ సమస్యపై స్పందించిన వనపర్తి మున్సిపల్ కమిషనర్

**తొలి సమయం, వనపర్తి, సెప్టెంబర్ 23**
వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు గ్రీన్ రోడ్స్ కాలనీ, సూర్యచంద్ర స్కూల్ రోడ్, అభి స్పోర్ట్స్ సమీపంలో నెలకొన్న డ్రైనేజీ సమస్యపై కుమార్ భేదడి మున్సిపల్ కమిషనర్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందించి, సమస్యను పరిష్కరించాలని కోరారు. కాలువకు మెయిన్ డ్రైనేజీ చానల్‌కు సరైన కనెక్షన్ లేకపోవడంతో మురుగు నీరు సక్రమంగా వెళ్లడం లేదని, దీంతో కాలనీలో మురుగు నీరు నిలిచిపోయి దుర్వాసన, దోమల సమస్య ఏర్పడుతోందని తెలిపారు. కుమార్ భేదడి కోరగా స్పందించిన మున్సిపల్ కమిషనర్ గారు వెంటనే కాలనీకి వచ్చి సమస్యను స్వయంగా పరిశీలించి వెళ్లారు. డ్రైనేజీ సమస్యను పరిశీలించి, మెయిన్ చానల్‌కు కనెక్షన్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్ సాగర్, వెంకటేశ్వర్ గౌడ్, శ్రీనివాస రాజు, కిరణ్ కుమార్, కుమార్ భేదడి తదితరులు పాల్గొన్నారు.



## డీజేలకు అనుమతి లేదు.. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు.

**ఇల్లందు సీఐ తాటిపాముల సురేష్.**

**తొలి సమయం, ఇల్లందు:సెప్టెంబర్, 23:**
ఇల్లందు: వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఇల్లందు పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు, వినాయక మండపాల నిర్వాహకులు, ఇతర ఉత్సవ కమిటీల సభ్యులు పోలీసుల సూచనలు, నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఇల్లందు సీఐ తాటిపాముల



సురేష్ సూచించారు.ఈ నెల 24 న జరిగే వినాయక నిమగ్నఉత్సవాల సందర్భంగా డీజేలు వినియోగించేందుకు ఎలాంటి అనుమతి లేదని స్పష్టం చేశారు. ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని కోరారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భక్తి, శ్రద్ధలతో ఉత్సవాలను నిర్వహిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సీఐ సురేష్ కోరారు. శాంతియుతంగా ఉత్సవాలు జరుపుకోవడం అందరి బాధ్యత అని తెలిపారు

## కుంజా వారి గుంపులో ఘనంగా గణనాథుని నిమజ్జనం

**9వ వార్డు సభ్యురాలు కుంజా సుజాత.**

**తొలి సమయం, ఇల్లందు:సెప్టెంబర్, 23:**
ఇల్లందు మండలం: సుదిమల్ల గ్రామపంచాయతీ పరిధిలోని కుంజా వారి గుంపులో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించి, అనంతరం గణనాథుని నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తొమ్మిదవ వార్డు సభ్యురాలు కుంజా సుజాత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు



నిర్వహించారు.వినాయకుడి ప్రతిమను ఊరేగింపుగా తీసుకెళ్లి భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా భక్తులు గణపతి నామస్మరణ చేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. నవరాత్రి ఉత్సవాలు విజయవంతంగా ముగియడంతో నిర్వాహకులు, భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సుదిమల్ల గ్రామపంచాయతీ సర్పంచ్ కుంజా సుకనయ్య, బీఆర్ఎస్ మండల నాయకులు ఇర్పా కాంతారావు, కుంజ తిరుపతమ్మ, మాజీ దివంగత ఎమ్మెల్యే ఊకె అబ్బయ్య సతీమణి ఊకె లక్ష్మి, కల్తీ రాములు, వెంకటేశ్వర్లు, కుంజా పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఏకరూప దుస్తులు, బెల్టుల పంపిణీ

**తొలి సమయం, ఇల్లందు:సెప్టెంబర్, 23:**
ఇల్లందు మండలం: సుదిమల్ల గ్రామపంచాయతీ పరిధిలోని ఎంపీపీఎస్ కొత్తూరు పాఠశాలలో విద్యార్థులకు నూతన ఏకరూప దుస్తులు, బెల్టుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు ఉప సర్పంచ్ ఊకె లక్ష్మీనారాయణ చేతుల మీదుగా ఏకరూప దుస్తులు, బెల్టులను అందజేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఉప సర్పంచ్ ఆకాంక్షించారు. పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. పాఠశాల



ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు విద్యార్థులకు



నూతన దుస్తులు, బెల్టులు అందజేసినందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపం వద్ద మహా అన్నదానం

**తొలి సమయం, ఇల్లందు:సెప్టెంబర్, 23:**
ఇల్లందు, వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఇల్లందు పట్టణంలోని అంబజార్ 17వ వార్డు, కళాస్‌బస్తీలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద బుధవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.కమిటీ సభ్యులు గోపాల్ సేటు, నందు సేటు ఆహ్వానం మేరకు బీఆర్ఎస్ పార్టీ ఫౌండర్ మెంబర్, ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ



అధ్యక్షుడు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగల రాజేందర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ టౌన్ మాజీ ఉపాధ్యక్షుడు అబ్దుల్ నబీ, నాయకులు రాచపల్లి శ్రీనివాస్, ఎండీ అమీర్, యువజన నాయకుడు మునిగంటి శివ, తెలంగాణ ఉద్యమకారుడు రాంలాల్ పాసి తదితరులు పాల్గొన్నారు.

## వరుస చోరీలకు పాల్పడుతున్న ముఠా అరెస్ట్

మంచిర్యాల: మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి నియోజకవర్గ పరిధిలో పలు ప్రాంతాల్లో వరుస చోరీలకు పాల్పడుతున్న ఆరుగురు సభ్యుల దొంగల ముఠాను పోలీసులు సంయుక్తంగా అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి రూ.50 వేల నగదు, రెండు బైకులు, 10 కిలోల కాపర్ వైర్, ఐదు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. బుధవారం తాండూర్ సర్కిల్ పోలీస్ కార్యాలయంలో సీఐ దేవయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్ కేసు వివరాలను వెల్లడించారు.ఏసీపీ తెలిపిన వివరాల ప్రకారం.. గత కొంతకాలంగా బెల్లంపల్లి, తాండూర్, భీమిని, నెన్నెల, తాళ్ల గురజాల, తిర్యాణి, రెబ్బెన మండలాల్లో నిందితులు వరుస చోరీలకు పాల్పడుతున్నారు. తాళం వేసి ఉన్న ఇళ్లు, కిరాణా దుకాణాలను లక్ష్యంగా చేసుకుని చోరీలు చేయడంతో పాటు వ్యవసాయ పంట పొలాల్లోని ట్రాన్స్‌ఫార్మర్లలో కాపర్ వైర్లను కూడా అపహరిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ క్రమంలో ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేసిన పోలీసులు ఆరుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.50 వేల నగదు, రెండు ద్విచక్ర వాహనాలు, 10 కిలోల కాపర్ వైర్, ఐదు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.అరెస్టయిన వారిలో కత్తెర్లకు చెందిన దూల రాజేశం, మీసాల బిక్షపతి, దూల నవీన్, బట్వాన్‌పల్లికి చెందిన ఊగం రాజేష్, బోయపల్లికి చెందిన బండి నీలేష్, రోల్లపాడుకు చెందిన రెబ్బెన శ్రీకాంత్ ఉన్నట్లు ఏసీపీ తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. కేసును ఛేదించడంలో కీలకంగా పనిచేసిన పోలీసు సిబ్బందిని ఏసీపీ కిరణ్ కుమార్ క్యాష్ రివార్డుతో అభినందించారు. ఈ సమావేశంలో భీమిని, తాండూర్, బెల్లంపల్లి, నెన్నెల, తిర్యాణి ఎస్సైలు పాల్గొన్నారు.

# ఏడాదిగా సోషల్ మీడియాకు దూరంగా ఐశ్వర్య లక్ష్మి

## వాటితో విసిగిపోయానంటూ కామెంట్..!

దక్షిణాది చిత్ర పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి ఐశ్వర్య లక్ష్మి గత ఏడాది కాలంగా సోషల్ మీడియాకు దూరంగా ఉంటున్నారు. సాధారణంగా సినీ తారలు తమ సినిమాల ప్రచారం, వ్యక్తిగత విషయాలు, అభిమానులతో అనుసంధానం కోసం సామాజిక మాధ్యమాలను విస్తృతంగా ఉపయోగిస్తుంటారు. అయితే ఐశ్వర్య లక్ష్మి మాత్రం అందుకు భిన్నంగా సోషల్ మీడియాకు పూర్తిగా దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నారు. తాజాగా తన నిర్ణయం వెనుక ఉన్న కారణాలను ఆమె వెల్లడించారు. సోషల్ మీడియాను పూర్తిగా వదిలేస్తానని తాను ఎప్పుడూ ఊహించలేదని ఐశ్వర్య లక్ష్మి తెలిపారు. మొదట కొంతకాలం మాత్రమే సామాజిక మాధ్యమాలకు విరామం తీసుకుని, ఆ తర్వాత మళ్లీ తిరిగి రావాలని భావించానని చెప్పారు. అయితే కాలం గడిచే కొద్దీ సోషల్ మీడియాలో చోటుచేసుకుంటున్న పరిణామాలను గమనించిన తర్వాత తిరిగి రావాలనే ఆలోచనను విరమించుకున్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా ఏఐ ఆధారిత కంటెంట్ విపరీతంగా పెరగడం, దాన్ని ఉపయోగించి కొందరు చేస్తున్న అసభ్యకరమైన ఎడిటింగ్ తనను తీవ్రంగా ఇబ్బంది పెట్టిందని ఐశ్వర్య లక్ష్మి పేర్కొన్నారు. సోషల్ మీడియా వేదికల్లో ఇలాంటి కంటెంట్ పెరుగుతుండటం తనకు నచ్చలేదని, చివరకు మానసిక ప్రశాంతత కోసం పూర్తిగా దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. సోషల్ మీడియాలో ఉన్న సమయంలో కామెంట్లు, పర్సనల్ మెసేజెస్ తాను చదివేదాన్నని ఐశ్వర్య లక్ష్మి తెలిపారు. అయితే వాటిని పదేపదే చదవడం వల్ల తనపై ప్రతికూల ప్రభావం పడేదని చెప్పారు. కొన్నిసార్లు ప్రపంచమంతా తనకు వ్యతిరేకంగా ఉందనే భావన కలిగేదని వెల్లడించారు. ముఖ్యంగా ప్రతికూల వ్యాఖ్యలు మనకు తెలియకుండానే మన ఆలోచనా విధానాన్ని ప్రభావితం చేస్తాయని ఆమె అభిప్రాయపడ్డారు. ఒక దశలో తనను ఎవరూ ఇష్టపడరనే భావన కూడా కలిగిందని తెలిపారు. అందుకే సోషల్ మీడియా నుంచి దూరంగా ఉండటం తనకు ఎంతో ఉపశమనాన్ని ఇచ్చిందని చెప్పారు. సోషల్ మీడియాకు దూరంగా ఉండటం వల్ల తన జీవితంలో ఎంతో స్వేచ్ఛ లభించినట్లు అనిపిస్తోందని ఐశ్వర్య లక్ష్మి పేర్కొన్నారు. ప్రస్తుతం తాను చాలా సంతోషంగా ఉన్నానని, సామాజిక మాధ్యమాల్లో ఉండకపోవడం వల్ల తనకు ఎలాంటి అసంతృప్తి లేదని తెలిపారు. తాను మళ్లీ సోషల్ మీడియాలోకి రావాలని తన నిర్వాహకులు సూచించిన విషయాన్ని కూడా ఆమె వెల్లడించారు. సోషల్ మీడియా ఖాతాను తిరిగి ప్రారంభించకపోతే ఆర్థికంగా చాలా నష్టపోతానని వారు చెప్పినట్లు తెలిపారు. అయితే డబ్బు కంటే తనకు లభిస్తున్న మానసిక ప్రశాంతతే ముఖ్యమని వారికి చెప్పినట్లు ఐశ్వర్య లక్ష్మి వెల్లడించారు. సోషల్ మీడియాకు దూరంగా ఉండటంతో బ్రాండ్ ప్రచారాల విషయంలో కూడా కొన్ని అవకాశాలను వదులుకోవాల్సి వస్తుందని ఐశ్వర్య లక్ష్మి తెలిపారు. తాను సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయలేనని స్పష్టం చేశారు. అయితే సోషల్ మీడియాలో ప్రచారం చేయకపోయినా ప్రజలు తనను సినిమాల ద్వారానే గుర్తుపెట్టుకోవాలని కోరుకుంటున్నట్లు చెప్పారు.



# ఊరిలో ఒక నక్క ఉండేది.. బాలకృష్ణ వాయిస్‌తో ఫహద్ ఫాసిల్ 'డోన్ట్ ట్రబుల్ ది ట్రబుల్' ట్రైలర్



మాలీవుడ్ స్టార్ యాక్టర్ ఫహద్ ఫాసిల్ హీరోగా నటిస్తున్న తెలుగు డెబ్యూ ఫిల్మ్ ఐశీత్ ౹తీశీబఎ్రీవ్ ష్ట్రవ ౹తీశీబఎ్రీవ. ఫాంటసీ ఎలిమెంట్స్‌తో వస్తోన్న ఈ చిత్రాన్నిబాహుబలి ఫేం ఆర్కా మీడియా వర్క్స్ తెరకెక్కిస్తుండటంతో అంచనాలు భారీగా నెలకొన్నాయి. శశాంక్ యేలేటి డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ ట్రైలర్‌ను మేకర్స్ లాంచ్ చేశారు. ఊరిలో ఒక నక్క ఉండేది.. దానికి రెండు విషయాలు చాలా బాగా తెలుసు.. ఒకటి డబ్బులు.. రెండోది ట్రబుల్ అంటూ బాలకృష్ణ వాయిస్ ఓవర్‌తో షురూ అయింది ట్రైలర్. ఎక్కడ డబ్బులున్నా అది వాసనతో పసిగట్టేసేది.. ఎక్కడ ట్రబుల్ ఉన్నా అది తప్పించుకుని పారిపోయేది.. ఒక రోజు డబ్బులు, ట్రబుల్ ఒకేసారి ఎదురయ్యాయి. నక్కకు డబ్బులు మాత్రమే కనిపించాయి.. కానీ దాని పక్కనే ట్రబుల్ కనిపించలేదు.. అంటూ సాగుతున్న ట్రైలర్ ఫహద్ ఫాసిల్‌తోపాటు సారా పాలేకర్ మధ్య సన్నివేశాలతో కొంచెం ఫన్, కొంచెం సీరియస్ ఎలిమెంట్స్‌తో ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచేస్తోంది. ఆర్కా మీడియా వర్క్స్, ఎస్ ఎస్ రాజమౌళి కుమారుడు ఎస్‌ఎస్ కార్తికేయ ూష్ట్రశీఠఅస్త్ర దీబంఱఅవం సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ఎస్‌ఎస్ రాజమౌళి సమర్పిస్తున్న ఈ మూవీకి కాలభైరవ సంగీతం అందిస్తున్నాడు. అక్టోబర్ 2న తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో గ్రాండ్‌గా ఈ మూవీని విడుదల చేస్తున్నారు.




# మరోసారి విజయ్ దేవరకొండ-రష్మిక జోడీ మ్యాజిక్..

## 'రణబాలి' నుంచి 'ఏందయ్యా స్వామి' పాట విడుదల

టాలీవుడ్‌లో ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ పొందిన జోడీల్లో విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జోడీ ఒకటి. 'గీత గోవిందం', 'డియర్ కామ్రేడ్' చిత్రాల్లో కలిసి నటించిన ఈ జంట మరోసారి 'రణబాలి' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. రాహుల్ సాంకృత్యన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. తాజాగా ఈ సినిమా నుంచి 'ఏందయ్యా స్వామి' అనే పూర్తి పాటను చిత్రబృందం విడుదల చేసింది. 'ఏందయ్యా స్వామి' పాటకు అజయ్--అతుల్ సంగీతం అందించారు. పల్లెటూరి జానపద శైలికి ఆధునిక మెలోడీ స్వరాలను జోడిస్తూ పాటను ప్రత్యేకంగా రూపొందించారు. మొదటిసారి వినగానే శ్రోతలను ఆకట్టుకునేలా సంగీతాన్ని తీర్చిదిద్దారు. పాటలోని సాహిత్యం కూడా గ్రామీణ ప్రేమ, భావోద్వేగాలను ప్రతిబింబించేలా సాగుతుంది. "ఏందయ్యా స్వామి.. ఇంతగా గాస్తాంది.. ఎన్నెలా ఊపేస్తా ఉంది" అంటూ సాగే పదాలు పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. గ్రామీణ వాతావరణాన్ని ప్రతిబింబించే పదజాలం, జానపద బాణీ, మెలోడీ కలయిక పాటకు ప్రత్యేకమైన అనుభూతిని అందిస్తున్నాయి. ఈ పాటలో విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న మధ్య కెమిస్ట్రీ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. గతంలో 'గీత గోవిందం', 'డియర్ కామ్రేడ్' సినిమాల్లో ఈ జోడీకి వచ్చిన ఆదరణ నేపథ్యంలో.. 'రణబాలి'లో వీరిద్దరినీ కలిసి చూడటంపై అభిమానుల్లో మొదటి నుంచే ఆసక్తి ఉంది. తాజాగా విడుదలైన పాటలో వీరిద్దరి మధ్య కనిపించే ప్రేమ, భావోద్వేగాలు, సహజమైన హావభావాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా పాత్రలకు తగ్గట్టుగా విజయ్, రష్మిక కనిపిస్తున్న తీరు సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతోంది. పాటలోని దృశ్యాల్లో పల్లెటూరి వాతావరణాన్ని సహజంగా చూపించే ప్రయత్నం కనిపిస్తోంది. పాత్రల దుస్తులు, పరిసరాలు, విజువల్స్ అన్నీ కథ జరిగే ప్రాంతానికి తగ్గట్టుగా ఉండటంతో పాటకు మరింత సహజత్వం వచ్చింది. 'ఏందయ్యా స్వామి' పాట విడుదలైన వెంటనే ప్రేక్షకుల నుంచి స్పందన మొదలైంది. ముఖ్యంగా పాటలోని జానపద శైలి, సంగీత కూర్పు, సాహిత్యం గురించి అభిమానులు చర్చించుకుంటున్నారు. విజయ్ దేవరకొండ--రష్మిక జోడీని మరోసారి తెరపై చూడబోతుండటంతో వారి అభిమానుల్లోనూ ఈ పాటపై ఆసక్తి కనిపిస్తోంది. గాయకుల ఆలాపన, సాహిత్యానికి అనుగుణంగా రూపొందించిన దృశ్యాలు పాటకు ప్రత్యేకమైన వాతావరణాన్ని తీసుకొచ్చాయి.

# పుష్పలో ఆ రోల్ నేనే చేయాల్సింది: శివాజీ ఆసక్తికర కామెంట్స్



టాలీవుడ్ నటుడు శివాజీ ఆసక్తికర కామెంట్స్ చేశారు. అల్లు అర్జున్ హీరోగా వచ్చిన పుష్ప మూవీ గురించి ఆయన మాట్లాడారు. కోర్టు మూవీ హీరో నటించిన తెల్లకాగితం ట్రైలర్ లాంఛ్ ఈవెంట్‌కు హాజరైన ఆయన పుష్ప సినిమా గురించి కామెంట్స్ చేశారు. ఆ మూవీలో కీలక పాత్రపై ఓ ఇంట్రెస్టింగ్ విషయాన్ని పంచుకున్నారు. సినిమా ఇండస్ట్రీలో ఎవరికి ఏ పాత్ర రాసిపెట్టి ఉంటే వాళ్లకే దక్కుతుందన్నారు. పుష్ప చిత్రంలో సునీల్ పోషించిన రోల్ మొదట తనకే వచ్చిందని శివాజీ వెల్లడించారు. మంగళ శీను పాత్ర నేను చేయాల్సిందని తెలిపారు. కానీ మనం ఎంత అనుకున్నా.. విధి ఒకటి రాసి పెట్టి ఉంటుందని శివాజీ అన్నారు. అది సునీల్ ఖాతాలోకి వెళ్లాలని రాసిపెట్టి ఉందన్నారు. అందుకే సునీల్ మంగళం శీనుగా మిమ్మల్ని అలరించాడని తెలిపారు. ఆ క్యారెక్టర్‌లో సునీల్ అద్భుతంగా నటించారని కొనియాడారు. అలా మంగళం శ్రీను పాత్ర వెనుక ఉన్న అసలు నిజాన్ని రివీల్ చేశారు. ఈ సందర్భంగా తెల్ల కాగితం సినిమాతో తనకున్న అనుబంధాన్ని శివాజీ గుర్తుచేసుకున్నారు. రాజమండ్రి నేపథ్యంలో సాగే స్వచ్ఛమైన ప్రేమకథ తన వద్దకు వచ్చిందన్నారు. ఈ కథ వినగానే విపరీతంగా నచ్చడంతో తానే స్వయంగా నిర్మించాలని కూడా భావించినట్లు చెప్పారు. ఒక చిన్న టౌన్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ ఎమోషనల్ లవ్ స్టోరీ ప్రేక్షకుల హృదయాలను హత్తుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ మూవీ హీరో హర్ష్ రోషన్ కెరీర్‌లో ఓ మైలురాయిగా నిలవాలని కోరుకుంటున్నట్లు శివాజీ తెలిపారు.

PUBLICATIONS AND PRINTERING BY VEMULA AYODHYA RAMULU, H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506101, TELTEL NO 12283, PHONE NUMBER 9000689544...